

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,27 డిశంబర్ 2025

8 పేజీలు


## కాకినాడ సంత చెరువు సాక్షిగా

# సర్కారు ఖజానాకు కన్నం!

- రెడీమేడ్ మాఫియా వెనుక కమర్షియల్ టాక్స్ అధికారుల హస్తం
- పండుగ వేళ రెడీమేడ్ మాఫియా 'లక్ష్యం'.. కోట్ల వ్యాపార జిఎస్టీ ఎగవేత
- రోడ్లు కబ్జా చేసి యదేచ్ఛగా రెడీమేడ్ వ్యాపారం.. అన్ని శాఖల అధికారుల అండదండలు !
- లక్షల్లో వివిధ శాఖల అధికారులకు మామూళ్లు







**కాకినాడ సంత చెరువు సాక్షిగా కోట్ల రూపాయల వ్యాపార జీఎస్టీ కొల్లగొడుతోంది .. నూతన సంవత్సర, సంక్రాంతి వేళ రెడీమేడ్ మాఫియా అధికారుల అండతో రెచ్చిపోతూ సర్కారు ఖజానాకు భారీగాకన్నంవేస్తోంది. పక్కా బిల్లు అడిగితే డిస్కౌంట్ సాకులు చెబుతూ, కేవలం తెల్ల కాగితాలు, పర్సనల్ ఫోన్‌పేలతో పన్ను ఎగవేతను రాజ్యాంగబద్ధం చేస్తున్నారు. అక్రమ సంపాదనలో అధికారులకు వాటాలు అందుతూ ఉండడంతో తనిఖీలు అటకెక్కాయి. రోడ్డుమీదకు వ్యాపారం వచ్చేసింది.తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయి. వినియోగదారులారా మీరు కొనే ప్రతి రడీమెడ్ బట్టలకి పక్కా జిఎస్టి బిల్లు అడగండి.. అది మీబట్ట నాణ్యతకు ఉపయోగ పడుతుంది. వ్యాపారులు అధికారులు కుమ్మక్కై ప్రభుత్వ ఖజానాకి కన్నం పెడుతున్నారు. విజిలెన్స్ విభాగాలు నిద్ర లేవకపోతే టాక్స్ ఎగవేత నగదు అవినీతి తిమింగలాల పాలవడం ఖచ్చితం.. దీనిపై ఉమ్మడి గోదావరి జిల్లాలో సూర్య బ్యూరో ప్రత్యేక కథనం...**

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

కాకినాడ నగరం నడిబొడ్డున ఉన్న 'సంతచెరువు' రెడీమేడ్ క్లాత్ మార్కెట్ ఇప్పుడు పన్ను ఎగవేతదారులకు అడ్డాగా మారింది. సామాన్యుడు సూది కొన్నా జిఎస్‌టి వసూలుచేసే ప్రభుత్వ వ్యవస్థలు, ఇక్కడ కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నా కళ్లు మూసుకుంటున్నాయి. నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల సీజన్‌ను అడ్డుపెట్టుకుని, కొందరుఅవినీతి అధికారుల అండతోవ్యాపారులు ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారు.

**సంక్రాంతి సందడి..పన్ను ఎగవేత దందీ!**

ప్రస్తుతం నూతన సంవత్సర వేడుకలు, సంక్రాంతి పండుగ వస్తుండటంతో సంతచెరువు మార్కెట్ జనసందోహంతో కిటకిటలాడుతోంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నలుమూలల నుండి వేలాది మంది ప్రజలు రడీమెడ్ బట్టలకి ఇక్కడకు వస్తుంటారు. రోజుకు రూ.2 నుండి 5 కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నా, రికార్డుల్లో మాత్రం నామమాత్రపు లావాదేవీలే కనిపిస్తున్నాయి.

**అక్రమాల తీరు 'నగదు' లేదా 'ఫోన్ పే'.. బిల్లుకు నో నో!**

ఈమార్కెట్‌లో వ్యాపారంమొత్తంపక్కాగా 'అన్-అఫీషియల్'గా సాగుతోంది.

- తరువాయి 2లో..

## నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 31 బుధవారం రోజున

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** :నూతన సంవత్సరాన్ని పురస్కరించు కుని రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1,2026న పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను డిసెంబర్ 31,2025 బుధవారం ఒకరోజు ముందుగానే పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనేపథ్యంలో జిల్లాలోని అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు, (ఏూణూలు), మున్సిపల్ కమిషనర్లు డిసెంబర్ 30,2025న అవసరమైననగదు ఉపసంహారణకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పింఛన్ లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమయానికి పంపిణీ జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

అలాగే, ఈ విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేసేందుకు తగిన ప్రచారం కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ కోరారు. పింఛన్ల పంపిణీ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా నిర్వహించే బాధ్యతను సంబంధిత అధికారులు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్‌కీర్తిచేకూరి పేర్కొనడం జరిగింది.

# కాకినాడలో వైద్య విప్లవం

## రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ - ఐఎంఏ చారిత్రాత్మక భాగస్వామ్యం






**కాకినాడ,మేజర్‌న్యూస్ :** సేవారంగంలో అగ్రగామిగా ఉన్న రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ మరియు వైద్య నిపుణుల వేదిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాకినాడశాఖ సంయుక్తంగా వైద్యరంగంలో పెనుమార్పులకు శ్రీకారం చుట్టాయి. ఐఎంఏ కాకినాడ చాప్టర్ నూతన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ రామకృష్ణ (ఆర్కే)ను రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు.

**పాఠశాల విద్యార్థులకు 'సిపిఆర్' శిక్షణ :** ఈ సందర్భంగా డాక్టర్ ఆర్కే మాట్లాడుతూ, సమాజంలో ప్రాణాపాయస్థితిలో ఉన్నవారిని కాపాడేందుకు కార్డియో పల్మనరీ రిససిటేషన్‌పై భారీ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ప్రకటించారు.కాకినాడ,పిఠాపురం పరిసరాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ఐఎంఏలోని నిష్ణాతులైన వైద్యుల ద్వారా ప్రత్యక్ష శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.ఈ ప్రాణరక్షక విద్యను తమ విద్యార్థులకు నేర్పించాలనుకునే ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఐఎంఏను సంప్రదించాలని ఆయన కోరారు.

**సేవలో ముందడుగు :** "రోటరీలో లభించిన నాయకత్వ లక్షణాలతోనే శుక్రవారం ఐఎంఏ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టాను.

ఐఎంఏ నిపుణుల సేవలను రోటరీ వేదిక ద్వారా సామాన్య ప్రజలకు, ముఖ్యంగా పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందేలా కృషి చేస్తాం" అని డాక్టర్ ఆర్కే స్పష్టంచేశారు.

- తరువాయి 2లో..

## కాకినాడ సంతచెరువు సాక్షిగా

# సర్కారు ఖజానాకు కన్నం!

**మొదటిపేజి తరువాయి**

**పరిశోధనలో తేలిన నిజాలు : కనపడని జీఎస్‌టి నెంబర్లు :** నిబంధనల ప్రకారం ప్రతి షాపు బోర్డుపై జీఎస్‌టి నెంబర్ ఉండాలి. కానీ ఇక్కడ ఏ ఒక్క షాపులోనూ అది కనిపించదు. కనీసం కౌంటర్ల వద్ద కూడా రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు లేవు. బిల్లులు జీఎస్టి ఇన్ వాయిస్‌తో ఇవ్వరు.

**వైట్ పేపర్ బిల్లులే రాజమార్గం** : కస్టమర్లకు ఇచ్చేవి పక్కా జీఎస్‌టి బిల్లులు కావు. కేవలం తెల్ల కాగితాలపై రాసిచ్చే చిట్టీలే ఇక్కడ 'అధికారిక' పత్రాలు. దీనివల్ల ప్రభుత్వానికి చెల్లించాల్సిన 5 శాతం నుండి 12 శాతం జీఎస్టీ పన్నును వ్యాపారులు తమ జేబుల్లో వేసుకుంటున్నారు.

డిజిటల్ మాయాజాలం : నగదు రూపంలోనే కాకుండా, ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపులను షాపుల పేరు మీద కాకుండా, వ్యక్తిగత అకౌంట్లకు మళ్లించడం ద్వారా టర్నోవర్‌ను తక్కువ చేసి చూపిస్తున్నారు.

**అధికారుల 'దోస్తీ'.. సర్కారుకు 'శాస్తి'**

ఇంతభారీస్థాయిలో అక్రమాలు జరుగుతున్నా కమర్షియల్ టాక్స్ అధికారులు అటువైపు చూడకపోవడం వెనుక పెద్ద 'మామూళ్ల' పర్వమే ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.ముఖ్యంగా సంక్రాంతి మామూళ్ల పేరుతో అధికారులకుభారీగానజరానాలుఅందుతున్నాయని సమాచారం.

"సంక్రాంతి సీజన్ మొదలైనప్పటి నుండి తనిఖీలు నామ మాత్రంగా కూడా లేవు. ఏవైనా ఫిర్యాదులు వస్తే ఉన్నతాధికారులు రావడానికి ముందే స్థానిక వ్యాపారులకు సమాచారం ఇచ్చి 'అన్నీ' సర్దుబాటు చేయిస్తున్నారు."– పేరు వెల్లడించడానికి ఇష్టపడని స్థానిక ఓనరు.

**లెక్కలు వేస్తే కళ్ళు చెదరాల్సిందే!**

పండుగ సీజన్‌లో డిసెంబర్ నుండి జనవరి వరకు ఇక్కడ సుమారు రూ.100 కోట్ల పైచిలుకు వ్యాపారం జరుగుతుందని అంచనా. పన్ను నష్టం: కేవలం 5 శాతం జీఎస్‌టి వేసుకున్నా, ప్రభుత్వానికి అందాల్సిన కోట్లాది రూపాయల ఆదాయం ఆవిరైపోతోంది.

**అసమాన పోటీ :** నిజాయితీగా పన్ను కట్టి, పక్కా బిల్లులు ఇచ్చే షోరూమ్‌ల యజమానులు ఈ అక్రమ వ్యాపారుల పోటీని తట్టుకోలేక కుదేలవుతున్నారు.

**ఖజానాకు కన్నం :** అవినీతి అధికారుల జేబులు నిండుతుంటే, రాష్ట్ర అభివృద్ధికి చెందాల్సిన ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది.

**డిమాండ్ : ఉన్నతాధికారులు స్పందిస్తారా?**

ఇప్పటికైనా స్టేట్ టాక్స్ కమిషనర్, విజిలెన్స్ విభాగాలు తక్షణమే స్పందించాలి. నూతన సంవత్సర, సంక్రాంతి సీజన్ ముగిసేలోపు సంతచెరువు మార్కెట్‌పై మెరుపు దాడులు నిర్వహించి, స్టాక్ రిజిస్టర్లు మరియు క్యూఆర్ కోడ్ లింక్ అయిన బ్యాంక్ స్టేట్‌మెంట్లను తనిఖీ చేయాలి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న 'దొంగ' వ్యాపారులపై, వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాకినాడ ప్రజలు కోరుతున్నారు.

# పీడిత వర్గాల కోసం అహర్నిశలు శ్రమించిన వంగవీటి రంగా

**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** బాధిత పీడిత వెనుకబడిన వర్గాల కోసం అహర్నిశలు శ్రమించిన స్వర్గీయ వంగవీటి మోహనరంగా అందరికీ సూర్తిదాయకమని నీటిపారుదల శాఖా మంత్రి రామా నాయుడు అన్నారు. పట్టణంలోని మారుతి సెంటర్లో వంగవీటి మోహన రంగా విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి నిమ్మల మాట్లాడుతూ స్వర్గీయ మోహనరంగా ఒక్క పిలుపునిస్తే కోట్లాదిమంది జనం స్పందించే వారిని అన్నారు. అలాంటి నాయకుడి సూర్తితోనే కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చేగొండి హరిరామ జోగయ్య, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్ మోహన్ , పలువురు కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

# బడేటి కుటుంబానికి ఏలూరు నగరంతో ఎంతో అనుబంధం

**– జిల్లా టిడిపి అధ్యక్షులు బడేటి చంటి,**
**ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు**

**ఏలూరు,మేజర్ న్యూస్** : ఏలూరు నగరంతో బడేటి కుటుంబానికి ఉన్న అనుబంధం అందరికీ తెలిసిందేనని, అటువంటి కుటుంబానికి చెందిన మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బడేటి కోట రామారావు (బుజ్జి ) నిస్వార్థ ప్రజా సేవ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి ఆరవ వర్ధంతిని పురస్కరించుకుని ఏలూరులో ఘనంగా వేడుకలు నిర్వహించి ఆయనకు ఘన నివాళులర్పించారు. పలుచోట్ల అన్నదానాలు, దుస్తుల పంపిణీ, అల్పాహారాలు అందజేశారు.ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన బడేటి బుజ్జి వర్ధంతి కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఎ ఏం సి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బడేటి వెంకటరామయ్య తదితరులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పలువురికి తోపుడు బండ్లను, కుట్టు మిషన్లను, ట్రై సైకిళ్లను అందించారు. జోహార్ బుజ్జన్న గ్రూపు ఆధ్వర్యంలో 25 మంది క్యాన్సర్ పేషంట్లకు 4వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. పార్టీకి సేవలందించి మృతి చెందిన బుట్టి వెంకట్రావు, ఆర్నేపల్లి అప్పారావు కుటుంబాలకు ఎమ్మెల్యే 50 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించారు. అలాగే దివంగత బడేటి బుజ్జి స్ఫూర్తితో ఎమ్మెల్యే బడేటి చంటి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు తన వంతుగా లక్ష రూపాయలు విరాళాన్ని టి. నర్సాపురం మండల టిడిపి అధ్యక్షులు నాయుడు రామకృష్ణారావు గౌడ్, లక్ష రూపాయల విరాళాన్ని ఇరదల ముద్దుకృష్ణ, లక్ష రూపాయల విరాళాన్ని ఆర్ ఎన్ ఆర్ నాగేశ్వరరావు,20 వేల రూపాయల విరాళాన్ని నంగులూరి సత్యనారాయణ అందజేశారు. ఈ సందరరేగా జిల్లా పార్టీ అధ్యక్షులు బడేటి చంటి మాట్లాడుతూ పదవులు శాశ్వతం కాదని, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఎలా నిలవాలో బడేటి బుజ్జి ప్రజా సేవను చూసి నేర్చుకోవాలన్నారు. ప్రజా ఉపయోగ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టి ప్రజల మనసులు గెలిచిన వ్యక్తి వారి హృదయాల్లో నిజమైన నాయకుడిగా నిలిచిపోతాడని చెప్పారు. బడేటి బుజ్జి తదనంతరం తాను కూడా ప్రజలకు సేవలు అందించాలన్న ఏకైక లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానని ఆదిశగానే పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ఏలూరులో బడేటి కుటుంబం అంటే ఒక బ్రాండ్ అని,దాన్ని సార్థకత చేస్తూ బడేటి బుజ్జి ఎమ్మెల్యేగా తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్ ని సృష్టించుకున్నారని కొనియాడారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి చేతికి ఎముక లేని రీతిలో సహాయం అందించి పేదల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించు కున్నారన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి కూడా తన అన్న అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సేవలో తనదైన శైలిలో దూసుకుపోతూ తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్‌ని సృష్టించుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, పార్టీ కార్యాలయ కార్యదర్శి ఉప్పాల జగదీష్ బాబు,ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు,జిల్లా మీడియా కోఆర్డినేటర్ చల్లా వెంకట సత్య వరప్రసాదరావు, అధికార ప్రతినిధి పూజారి నిరంజన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి జంపా సూర్యనారాయణ, నాయకులు ఈతకోట శ్రీనివాసరావు, ఇసుకపల్లి తాతారావు, బెల్లపుకొండ కిషోర్,ఆర్నేపల్లి తిరుపతి, మంచం మై బాబు, వందనాల శ్రీనివాస్, బొద్దాని శ్రీనివాస్, ఆరేపల్లి మధు, పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాకినాడలో వైద్య విప్లవం

**మొదటిపేజి తరువాయి**

**గర్వకారణం – డాక్టర్ గోపీనాథ్ :** క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ, తమ క్లబ్ సభ్యుడైన డాక్టర్ ఆర్కే ప్రతిష్టాత్మక ఐఎంఏకు ఎంపికవ్వడం గర్వకారణమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో క్లబ్ నిర్వహించే భారీ వైద్య శిబిరాల్లో ఐఎంఏ భాగస్వామ్యం ఉంటుందని వెల్లడించారు. ఇదే వేదికపై క్లబ్ అధ్యక్ష నామినీగా ఎన్నికైన చందును కూడా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు పిడిజి డాక్టర్ ఎస్.వి.ఎస్.రావు చేతుల మీదుగా ఈ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. రోటరీ క్లబ్ కార్యదర్శి డాక్టర్ సానాప్రవీణ్,కోశాధికారి ఉదయ్ చక్రవర్తి మరియు ఇతర సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట

**– కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వాసుపత్రిలో సేవలు**
**– 1.50 కోట్లతో సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి 'నిమ్మల'**

**పాలకొల్లు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు లోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో కోటి యాభై లక్షలతో సుందరీ కరణ పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడారు. పాలకొల్లు నియోజకవర్గం తో పాటు నర్సాపురం, ఆచంట, రాజోలు తదితర నియోజకవర్గాలకు చెందిన 15 లక్షల మంది వరకు వైద్య సేవలు అందించే దిశగా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. గత టిడిపి ప్రభుత్వంలో 50 పడకల ప్రభుత్వాసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచి నూతన భవనానికి 12.60 కోట్లు నిధులు మంజూరయి, టెండర్లు,అగ్రిమెంటు జరిగిందన్నారు. దురదృష్టవశాత్తు వైసీపీ ప్రభుత్వ అధికారంలోకి రావడంతో 15 నెలలో పూర్తి కావలసిన ఆసుపత్రి భవన్ నిర్మాణ పనులు ఐదేళ్లలో పూర్తి కాలేదు అన్నారు. జరిగిన పనుల్లోనూ నాణ్యత ప్రమాణాలు పాటించలేదని, ప్రారంభం జరగకముందే వర్షపు నీరు లీకేజీ, పెచ్చులూడిపోవడం వంటివి జరిగాయి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆసుపత్రి భవనాన్ని కార్పొరేట్ స్థాయిలో నిర్మాణం జరిగేలా ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు పేద మధ్యతరగతి వర్గాలకు కార్పొరేటు నాణ్యత వైద్యం అందేలా తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. అందులో భాగంగానే సుందరీకరణ పనులకు డెవలప్మెంట్ అథారిటీ నుంచి కోటి 50 లక్షలుమంజూరయ్యాయి అన్నారు. పాలకొల్లు నియోజకవర్గం లో కోట్లాది రూపాయలతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతుంటే వైసీపీ శ్రేణులు సోషల్ మీడియాలో అసత్య, అబద్దాలను ప్రచారం చేస్తున్నారని దీనిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటే శ్వర రావు, కర్నేన గౌరు నాయుడు, ఉన్నమట్ల కబర్ది, ఎర్రం శెట్టి పద్మారావు, బోణం చినబాబు, మామిడి శెట్టి పెద్దిరాజు, గొట్టుము క్కల సూర్యనారాయణ రాజు, తుల రామలింగేశ్వరరావు, బోనం నాని, పొట్నూరి శ్రీనివాస్ , గాది వెంకన్న, చిన్నిమిల్లి గణపతి రావు, కలగట సురేష్,కొల్లి కొండ ప్రసాద్, ధనాన్ని సూర్య ప్రకాష్,శిడగం సురేంద్ర, బిట్ట లక్ష్మీనారాయణ,అల్లూరి సత్యనారాయణ రాజు, నూలి సత్యనారాయణ , ఆరిమిల్లి చిన్ని, బిర్దుకోట శేఖర్, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ గీతం విడుదల చేసిన బిషప్ జయరావు

**ఏలూరు,మేజర్ న్యూస్ :**'సువ్వి సువ్వి సువ్వాలా బాల యేసునికే ఉయ్యాల' అనే క్రిస్మస్ గీతాన్ని ఆర్ సి ఎం ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు విడుదల చేశారు.ఆయన ఈ గీతాన్ని రచించారు. జేవియర్ నగర్ లోని అమలోద్భవి కథేడ్రల్ లో ఈ గీతాన్ని పీఠాధిపతి గానం చేశారు. నాయక బృందం ఎం ఎఫ్ జేవియర్ మాస్టర్ నేతృత్వంలో ఈ పాటను గానం చేశారు. బిషప్ హౌస్ ప్రొక్యూ రేటర్ బి.రాజు స్వరకల్పన చేశారు. ప్రొక్యూరేటర్ రాజు ఇప్పటివరకుఆరు క్రిస్మస్ ఆల్బమ్ లు స్వరకల్పన చేశారు .ఆయన సోదరుడు బీ.డోమ్నిక్ బాబు సంగీతం సమకూర్చారు. క్రిస్మస్ గీతాన్ని స్వరకల్పన చేసిన ఫాదర్ రాజు, సంగీతాన్ని అందించిన ఆయన సోదరుడు డోమ్‌నిక్ బాబును ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు అభినందించారు.

# టిడిపిలో కష్టించి పనిచేసే వారికి తగిన గుర్తింపు

**– అమలాపురం పార్లమెంటరీ కమిటీకు ఎన్నికైనవారికి మంత్రి సుభాష్ అభినందనలు**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ తగిన ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజవర్గం నుంచి అమలాపురం పార్లమెంటరీ కమిటీలో సిర్రా సురేష్, వెంకటేశ్వరరావు, గంగరాజు పార్లమెంట్ కార్యదర్శులుగా, వను ం వీర బ్రహ్మం పార్లమెంట్ అధికార ప్రతినిధిగా నియమింపబడ్డారు. టీడీపీ పార్టీలో పదవులు రావడానికి కృషి చేసిన కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంను శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. రామచంద్రపురం నియోజకవర్గం నుండి సామాజిక సమీకరణలతో పార్టీ పదవులకు కృషి చేసిన మంత్రికి సిర్రా సురేష్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఇచ్చిన గౌరవంతో పార్టీ అభివృద్ధికి, పార్టీ కార్యకలాపాలను, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ మరింత బలోపేతం అయ్యే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, రామచంద్రపురం పట్టణ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దిగుమర్తి వీరబాబు, ఎమ్మార్పీఎస్ రామచంద్రపురం రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మందపల్లి వంశీ, ఏఎంసీ డైరెక్టర్ కందవల్లి శ్రీనివాసరావు, రామచంద్రపురం నియోజవర్గ కూటమి నాయకులు, ఎమ్మార్పీఎస్ రామచంద్రపురం రూరల్ అధ్యక్షులు ఇందాసి వెంకటస్వామి, కే.గంగవరం మండల అధ్యక్షులు పెందుర్తి కుమార్, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈ నెల 29న 'డిడియుజికెవై' ట్రైనింగ్ సెంటర్లలో శిక్షణకై జాబ్ మేళా

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో నిరుద్యోగ నిర్మూలన కోసం వారం వారం రామచంద్రపురం ఉపాధి భవన్‌లో నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా ఈ నెల 29వ తేదీన సోమవారం ఉదయం 10 గంటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే డిడియుజికెవై ట్రైనింగ్ సెంటర్లలో వివిధ కోర్సుల కొసం ట్రైనింగ్ తీసుకొను అభ్యర్థులు ఎంపికకు జాబ్ మేళా నిర్వహించబడుతుంది. కాకినాడ, రాజమండ్రి, సామర్లకోట, ముమ్మిడివరం, అమలాపురం సెంటర్లలో ఉన్న రిటైల్, వెబ్ డెవలపర్, జనరల్ డ్యూటీ అసిస్టెంట్, రోడ్ సర్వేయర్, ఎలక్ట్రికల్, ప్లంబర్, మల్టీ టెక్నీషియన్, హోమ్ వంటి కోర్సులలో 90 రోజులు శిక్షణ కల్పించి వారికి ఉపాధి అవకాశం కల్పించబడుతుంది. ఈ శిక్షణ సమయంలో పూర్తిగా భోజన, వసతి సదుపాయం కల్పించబడుతుంది. పదవ తరగతి ఆపై విద్యార్హత గల 18 నుంచి 35 లోపు సంవత్సరాలు ఉన్న గ్రామీణ యువత ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మంత్రి కార్యాలయం పేర్కొంది. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ఆధార్, రేషన్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రం, విద్యార్హత సర్టిఫికెట్లను తీసుకురావలసిందిగా తెలియజేయడమైనది. మరిన్ని వివరాలకు 9515481671, 8179329396 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.



# రావులపాడులో ప్రజాదర్బార్

**– స్వయంగా వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** క్షేత్రస్థాయిలో నెలకొని ఉన్న ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం మండలం రావులపాడులో శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పిర్యాదులు, వినతులు అందజేశారు.పలు సమస్యలను అక్కడికక్కడే ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను ఓపికగా విన్నారు. సంబంధిత శాఖల అధికారులకు సదరు సమస్యల పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజల నుంచి అందిన సమస్యలను వెంటనే అధికారులు పరిష్కరించాలని, సమస్యలు పరిష్కారం కాకుంటే అధికారులపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 445 వినతులు అందాయి.

## ఎమ్మెల్యే బండారును కలిసిన తెదేపా జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గంధం పల్లంరాజు శుక్రవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావును రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు వారికి దుశ్శాలువా కప్పి సత్కరించారు. అనంతరం జిల్లాలో నెలకొని ఉన్న రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

## గోపాలపురం గ్రామంలో కొత్త వెలుగులు

**– గోపాలపురం సెంటర్ నుండి లాకు వరకు డివైడర్ పై స్ట్రీట్ లైట్లు**
**– హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం గోపాలపురం గ్రామంలో గత ప్రభుత్వంలో కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో రుడా నిధులతో సుమారు రూ.35 లక్షల వ్యయంతో స్ట్రీట్ లైట్లు నిర్మించి ప్రారంభించటం జరిగింది. కొన్ని అనివార్య కారణాల వల్ల అప్పుడు లైట్లను వెలిగించడం సాధ్యపడలేదు. నిన్న రాత్రి గోపాలపురం గ్రామ సర్పంచ్ సబ్బిత మోహన్‌రావు, వార్డు మెంబర్లు మరియు వైసీపీ శ్రేణులు అంతా కలిసి లైట్లను వెలిగించడం జరిగింది. ఆ లైట్లు వెలగటంతో సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కిడ్నీ వ్యాధి బాధితునికి మంత్రి సుభాష్ రూ.10 వేలు సహాయం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఒక వ్యక్తికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకి వెళితే కాజులూరు మండలం ఉప్పుమిల్లి గ్రామానికి చెందిన కమ్మ సత్తి ప్రసాద్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ప్రసాద్ ఆర్థిక పరిస్థితిని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మంత్రి సుభాష్ శుక్రవారం రూ.10 వేలు చెక్కు అందజేశారు. మెరుగైన వైద్య సేవల కోసం కాకినాడ ఆసుపత్రికి పంపించి వైద్య సేవలు అందించారు. ఆర్థిక సహాయంతో పాటు, ఆసుపత్రికి పంపించి వైద్య సేవలు అందేలా సహకరించిన మంత్రి సుభాష్‌కు ప్రసాద్ కుటుంబ సభ్యులు, కూటమి పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# సరిహద్దు ప్రాంతాల్లో పోలీసు బలగాల గాలింపు

– ప్రజలు పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలి

– రంపచోడవరం డిఎస్పీ సాయి ప్రశాంత్

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** సరిహద్దు అటవీ ప్రాంతాల్లో పోలీసు బలగాల గాలింపు చర్యలు (కూంబింగ్ ఆపరేషన్స్) ముమ్మరంగా సాగుతున్నందున పర్యాటకులు, ఆయా పరిసర ప్రాంత ప్రజలు, మారుమూల అటవీ ప్రాంతాలకు వెళ్లవద్దని రంపచోడవరం డిఎస్పీ జి.సాయి ప్రశాంత్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం పోలీస్ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. మారేడుమిల్లి ఏజెన్సీ ప్రాంత పరిధిలో గత నెల నవంబర్ 18, 19 తేదీల్లో మావోయిస్టులు, పోలీసులకు మధ్య జరిగిన రెండు వేర్వేరు ఎదురు కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత మద్వి హిడ్మాతో సహా మొత్తం 13 మంది మృతి చెందిన విషయం విదితమే. కాగా ఒడిశా సరిహద్దులో డిసెంబర్ 25వ తేదీన ఒడిశాలోని కంధమాల్ జిల్లా అడవుల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్ట్ అగ్రనేత గణేష్ ఉయికే (హనుమంతు) సహా ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఘటనతో సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని, మావోయిస్టులు ఇంతకముందే కొన్ని ల్యాండ్ మైన్స్, ప్రెజర్ మైన్స్ భద్రతా బలగాలను హతమార్చే ఉద్దేశంతో పెట్టారని సమాచారం ఉందన్నారు. దీంతో మందుపాతరలను వెలికితీసే కార్యక్రమాలతో పాటు




సరిహద్దు ప్రాంతాల్లో పోలీసు బలగాల గాలింపు చర్యలు (కూంబింగ్ ఆపరేషన్స్) ముమ్మరంగా సాగుతున్నందున అటవీ ప్రాంతంలో పర్యాటకులు, పరిసర గ్రామాల ప్రజలు, మారుమూల అటవీ ప్రాంతాలకు వెళ్లవద్దని డిఎస్పీ సాయి ప్రశాంత్ సూచించారు.

## పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలి - డిడిఓ శ్యామల



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పల్లెలను పరిశుభ్రంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిడిఓ శ్యామల సూచించారు. శుక్రవారం పెద్దాపురం డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారిణి ఎం.శ్యామల మండలంలోని ఆర్.బి.పట్నం గ్రామంలో శానిటేషన్ పనులను డిప్యూటి ఎంపిడిఓ శేఖర్‌రెడ్డితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆమె పర్యటిస్తూ డ్రైన్లలో ఎప్పటికప్పుడు పూడిక తీయించి, దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటింటికి వెళ్ళి తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరణ నిర్వహించి, ఎస్‌డబ్లూపి కేంద్రాలకు తరలించాలన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉండాలని, చెత్త, చెదారం వీధులలో వేయకుండా పంచాయతి కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఎస్‌డబ్లూపి కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం పంచాయతీలో హౌస్ టాక్స్ వసూళ్ళు, ఐవిఆర్ఎస్ కాల్స్, సర్వేలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమె వెంట పంచాయతీ సెక్రటరీ ఎ.ఎస్.ఫణికుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రవల్లిక, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## కోడి పందాలు, పేకాట రాయుళ్లపై పోలీసుల దాడులు



**గోపాలపురం, మేజర్ న్యూస్:** గోపాలపురం మండలం దొండపూడి గ్రామం చివరిలో కోడి పందాలు పేకాట నిర్వహిస్తున్నారని సమాచారం రాగా ప్రొఫెషనల్ ఎస్సై పి.గణేష్ తన సిబ్బందితో శుక్రవారం దాడి చేశారు. ఘటనా స్థలంలో ఐదుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని రూ.5000 నగదు సీజ్ చేశారు. అలాగే కొవ్వూరుపాడులో పేకాట స్థావరాలపై మెరుపు దాడి చేయగా ఐదుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని సుమారు రూ.3000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ప్రొఫెషనల్ ఎస్సై పి.గణేష్ తెలిపారు.

## శ్రీ వనదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం చండీ హూమం



అన్నవరం, మేజర్ న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన, శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో, క్షేత్ర పాలకురాలిగా విరాజిల్లుతున్న, శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో, శుక్రవారం సందర్భంగా ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ వనదుర్గ అమ్మవారిని వివిధ రకముల పుష్పములతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు, వ్రత పురోహితులు, అమ్మవారికి శ్రీ సూక్తం, పురుష సూక్తం, మూల మంత్రములు, నవగ్రహ అర్చన నిర్వహించి, 11 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించిన భక్తులకు వేద పండితులు వేద ఆశీర్వచనం గావించగా, ఆలయ అర్చకులు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ అర్చకులు, వ్రత పురోహితులు, దేవస్థానం అధికారులు, భక్తులు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి పన్నుల వసూళ్ళపై డిఎల్‌పిఓ సమీక్ష



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఇంటి పన్నులు ప్రజలు సకాలంలో చెల్లించి, పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని పెద్దాపురం డిఎల్‌పిఓ ఎం.బాలామణి పేర్కొన్నారు. శుక్రవారం పెద్దాపురం మండలంలోని దివిలి గ్రామ పంచాయతీలో ఇంటి పన్నుల వసూళ్ళపై సమీక్ష సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ఇంటి పన్నుల వసూళ్ళలో పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు లక్ష్యాలను పూర్తి చేయాలని, ఇప్పటివరకు వసూలైన ఇంటి పన్నుల వివరాలను పరిశీలించి, పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు సూచించారు. అనంతరం సచివాలయంలోని పలు రికార్డులను ఆమె పరిశీలించారు. ఆమె వెంట పంచాయతీ సెక్రటరీ నక్కా సత్యనారాయణమూర్తి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేరవరంలో ఆధ్యాత్మిక శోభ



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ధనుర్మాస ఉత్సవాలు సందర్భంగా శుక్రవారం పేరవరం గ్రామం వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సోభిల్లింది. ఈ సందర్భంగా సుమారు 25 మంది మహిళలు, చిన్నారులు తదితరులు కలిసి శ్రీరామ నామం పఠిస్తూ నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. రెండు గంటల సమయం పాటు ప్రధాన వీధుల్లో ఆధ్యాత్మిక గీతాలను ఆలపిస్తూ ముందుకు సాగారు. చలిని కూడా లెక్కచేయకుండా వేకువ జామున మూడు గంటల నుండి ఉదయం వరకు ఏకధాటిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చిటికెన మహేష్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

– టీడీపీ నాయకులు

**ఎటపాక, మేజర్ న్యూస్ :** నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవిపై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని మండల టీడీపి నాయకులు హెచ్చరించారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో టీడీపీ ముఖ్య నాయకుల సమావేశాని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ అనంతబాబు ఎమ్మెల్యే శిరీష దేవిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఎమ్మెల్యే శిరీష దేవి గురించి మాట్లాడే హక్కు వారికి లేదన్నారు. పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం చేస్తున్నారనీ, మీరు గత ప్రభుత్వంలో శంకుస్థాపనలు చేసిన రోడ్లకు ఇంతవరకు ఒక్కటి కూడా మంజూరు కాలేదన్నారు. అవి శంకుస్థాపనలకే పరిమితమయ్యాయి అని, అంతే తప్ప వాటి గురించి మాట్లాడే నాథుడు లేరన్నారు. మీరు వదిలేసిన వాటిని మంజూరి చేసి పనులు ముందుకు సాగుతున్నాయని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తు, ప్రజా సంక్షేమమే తన లక్ష్యంగా పని చేస్తున్న శిరీష దేవిని అనే హక్కు వారికి లేదని, శిరీష దేవి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం చేపడితే



ఇకపై సాహించేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వర రావు,అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, గ్రామ కమిటీ నాయకులు బచినేని మల్లేశ్వరరావు, పెనుబల్లి సాయి, చంద్ర రఘు, గోమ్ము కొత్తగూడెం యంపిటీసి పాయం దేవి తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి తెలిపేరు యువకుడి మృతి





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఉపాధి కోసం ఊరు కానీ ఊరు చేపల వేటకు వెళ్లి నిర్జీవిగా ఇంటికి చేరిన యువకుని ఉదంతం వెలుగులోకి వచ్చింది. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని దేవిపట్నం మండలం కొండమొదలు పంచాయతీ తెలిపేరు గ్రామం, పెద్దబీమ్‌పల్లి 3 పునరావాస కాలనీకి చెందిన అందాల ఆనంద్ రెడ్డి అనే యువకుడు ఒక నెల క్రితం కొంతమందితో కలిసి జీవనోపాధి కోసం చేపల వేటకు వెళ్ళాడు. ఇతనికి భార్య, నాలుగు నెలలు వయస్సు గల చిన్న కొడుకు ఉన్నాడు. కుటుంబం పోషణ కోసం చేపల వేటకు వెళ్ళాడు. నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం కొత్తపల్లి, సీమలతుప్ప వీరభద్రదుర్గం, సోమశిల డ్యామ్‌లో చేపల వేటకు వెళ్లి నీటి మధ్యలో వల లాగుతుండగా జారి పడిపోయాడు అని వారితో పాటు ఉన్న వ్యక్తులు తెలిపారు. మన ఏజెన్సీ నుంచి సుమారుగా ఒక నెల క్రితం 70మంది వరకు గిరిజనులు ఊరు కానీ ఊరు పక్క జిల్లాకు జీవనోపాధి కోసం చేపల వేటకు వలస వెళ్లారు. ఇక్కడ కొంతమంది మధ్యవర్తుల సహకారంతో చాలా మంది ఏజెన్సీ ప్రాంతం నుంచి చేపల వేటకు వెళ్లారు మధ్యవర్తులు, ఎవరు కూడా చనిపోయిన వ్యక్తి కోసం గాని ఎవరు పట్టించుకోవడం లేదు అని తెలిపారు. వారికీ నెల నెల జీతం కింద కొంత అమౌంట్ అడ్వాన్స్‌గా తీసుకుంటారు, కుటుంబం పోషణ కోసం ఇంట్లో కొంత డబ్బులు ఇచ్చి కొంత అవసరాలు కోసం ఉంచుకుంటారు. ఇలా జీవనం గడిపే క్రమంలో ఇటువంటి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుంది. ఇటువంటి పరిణామాలు దృష్టిలో ఉంచుకొని ఇక నుంచి ఎవరు కూడా చేపల వేటకు గాని, ఇటుక బట్టి తయారు గాని వలస వెళ్తే ఇటువంటి పరిణామాలు చోటు చేసుకుం టాయి అని తెలియజేశారు, ఇటువంటి సమయంలో మధ్యవర్తులలో ఎవరు పట్టించు కోరు. కానీ ఇక్కడ ఆనంద్ రెడ్డి, మృతదేహం ఫొటోస్ ఆధారంగా చూస్తే ఆనంద్ రెడ్డిని కొట్టి చంపినట్టుగా అనుమానాలు ఉన్నాయి. చనిపోయి రెండు మూడు రోజులు కావచ్చుఅని కుటుంబం సభ్యులు తెలిపారు, డెడ్ బాడిని ఇక్కడకు తీసుకొని వచ్చి రీపోస్ట్‌మార్టం చేయాలని కుటుంబం సభ్యులు కన్నీరు మున్నీరుతో బాధతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటికి పెద్ద కొడుకు అటు తల్లిదండ్రులను, వారి భార్య, కొడుకును చూసుకునే దిక్కు లేదంటూ కోల్పోయామని విలపిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితిలో కుటుంబం చూసే దిక్కు లేదని, మధ్యవర్తులు మరియు చేపల పట్టించే ఓనర్ కలిసి కుటుంబానికి నష్ట పరిహారం కింద కుటుంబం పోషణకు భార్య కుమారుడుకి రూ.20లక్షలు ఇవ్వాలని కోరుతున్నారు.

# దేశ నిర్మాణంలో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలి..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాలు మేరకు ప్రత్తిపాడు నియోజక వర్గ ఇంచార్జీ కుండల సాయి కుమార్ యాదవ్ సూచనలతో నిఏలేశ్వరం మండలం సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీర బాల దివస్ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా పూర్వ కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశాన్ని, ధర్మాన్ని కాపాడడం కోసం ప్రాణాలు అర్పించిన సిక్కు 10 వ మత గురువు గురుగోవింద సింగ్ నలుగురు కుమారుల వీర గాథలను తెలియ జేస్తూ రాజ్యం కాపాడుటలో మొగలులతో యుద్ధం చేసి ప్రాణాలు కోల్పోయారన్నారు. మరొక ఇద్దరు జోరావర్ సింగ్, ఫతే సింగ్ చిన్నతనంలోనే హిందూ ధర్మ పోరాటంలో నవాబుల చేతిలో బంధీలై సజీవ దహనం అయ్యారన్న చరిత్రను శ్రీనివాస్ విద్యార్థులకు దేశ నిర్మాణంలో పిల్లలను భాగస్వామ్యం చేసే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో జన సేన మండల ఉపాధ్యక్షులు అచ్చే వీరబాబు, బీజేపీ నాయకులు వెలుగురి హరేరామ, ఉపాధ్యాయులు, 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బండారు సాయిబాబాకు నివాళులర్పించిన శేషారావు



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం కొత్తపల్లి అగ్రహారం గ్రామానికి చెందిన ప్రసిద్ధ శిల్పకళాకారుడు బండారు సాయి బాబా బొమ్మల సాయి గురువారం మృతి చెందిన సంగతి తెలుసుకున్న నిడదవోలు మాజీ శాసనసభ్యులు నిడదవోలు తెదేపా ఇంచార్జ్ ఏపీ స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు కొత్తపల్లిఅగ్రహారం గ్రామానికి వెళ్లి బండారు సాయిబాబా పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. బండారు సాయి బాబా భార్య కొత్తపల్లి గ్రామ సర్పంచ్ బండారు వెంకటరమణను కుమారుడు బాబీను కుమార్తె మంగాదేవిను పరామర్శించి ఓదార్చారు. బండారు సాయి బాబా తండ్రి సత్యం శిల్పి కావడంతో చిన్నతనం నుండే సాయిబాబా శిల్పకళలో నైపుణ్యం సాధించి సిమెంట్ విగ్రహాలు దేవతామూర్తులు దేశ నాయకులు వంటి ఎన్నో విగ్రహాలు చేసి రాష్ట్రవ్యాప్తంగా అందించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో వివిధ పదవులలో పనిచేసిన సాయిబాబా కొత్తపల్లి గ్రామ ఉపసర్పంచ్ గా ఉమా ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ గా కూడా పనిచేశారు. వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెదేపా నాయకుడు మారిశెట్టి పోతురాజు, మండల తెదేపా మాజీ అధ్యక్షుడు సలాది కృష్ణమూర్తి, ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్, మండల తెదేపా అధ్యక్షుడు అతికాల వెంకట రామకృష్ణమ్మ (శ్రీను), కానూరు పిఎసిఎస్ అధ్యక్షుడు వాకలపూడి వీర్రాజు, నల్లకులవారిపాలెం సర్పంచ్ నల్లకుల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ నక్క పాలేశ్వరరావ్, బొడ్డు రామాంజనేయులు, సలాది శ్రీహరి, మాణిక్రెడ్డి మురళీకృష్ణ, కొర్ల ఉదయభాస్కరరావు, పసలపూడి భద్రయ్య, శేషపు అప్పారావు, హనుమంతు సుబ్రహ్మణ్యం, బర్రె దొరస్వామి, మారిశెట్టి శ్రీనివాసరావు తదితరులు సాయిబాబా భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## లింగంపర్తి క్రిస్మస్ వేడుకల్లో ఎంపీ తంగెళ్ల ఉదయ్



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** లింగంపర్తి గ్రామంలో జీసస్ గాస్పల్ చర్చి పాస్టర్ కుంపట్ల పాల్ ప్రసాద్ నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ తంగెళ్ల ఉదయ్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు అనుసరణీయమని, క్రీస్తు త్యాగం చిరస్మరణీయమని, మరువలేనిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి బాబి, లింగంపర్తి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్, పలివెల వెంకటేష్, గంగిరెడ్ల మణికంఠ, తదితర జనసేన పార్టీ నాయకులు, సంఘ కాపరులు, దైవజనులు పాల్గొన్నారు.

## "నో ఫ్లెక్సీస్.. నో బ్యానర్స్.. సపోర్ట్ నేచర్ "

**– అభిమానులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** "నో ఫ్లెక్సీస్ నో బ్యానర్స్, సపోర్ట్ నేచర్" పర్యావరణ పరిరక్షణలో భాగంగా నావంతుగా డిసెంబర్ 28వ తేదీన తన పుట్టినరోజు సందర్భంగా ఎటువంటి ఫ్లెక్స్ స్, బ్యానర్స్ పెట్టవద్దని శాసన మండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్ అభిమానులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. డిసెంబర్ 26 వ తేదీ శుక్రవారం మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ ఫ్లెక్స్‌లు బ్యానర్స్ వాతావరణాన్ని కలుషితం చేస్తుందని, తద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని సాధ్యమైనంత వరకు ఫ్లెక్స్ వాడకం తగ్గించాలని ఆయన కోరారు. వాణిజ్య సంబధిత సమాచారం కోసం వేసే ఫ్లెక్స్ ప్రస్తుతం వ్యక్తి శుభాకాంక్షలు, పండుగ శుభాకాంక్షల కోసం వేయడం మూలంగా ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువ మొత్తంలో ఉండి పర్యావరణానికి నష్టం కలిగిస్తాయని ఆయన అన్నారు.

## కానూరు అగ్రహారంలో రీసర్వే ర్యాలీ, గ్రామ సభ




**పెరవలి,మేజర్ న్యూస్ :** పెరవలి మండలం కానూరు అగ్రహారం గ్రామంలో డిసెంబర్ 26వ తేదీ శుక్రవారం రిసర్వేపై గ్రామసభ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండల తహశీల్దార్ కే నిరంజన్, డిప్యూటీ తహశీల్దార్ సన్నీ బాబు , రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వోలు, సర్వేయర్లుతో పాటు గ్రామంలోని రైతులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు. గ్రామసభలో..22 ఏ జాబితా ప్రకారం కొందరి రైతుల భూములు సమస్య ఆన్లైన్లో ఎక్కవలసిన భూముల సమస్య రైతుల భూములు హెచ్చు తగ్గుల సమస్యలను పలువురు రైతులు తహశీల్దార్‌కే నిరంజన్‌కి వివరించారు. వాటన్నింటికీ పరిష్కార మార్గమే ఈ రీసర్వే అని అందరూ రైతులు మీ వద్ద గల భూమి తాలూకా దస్తావేజుల పత్రాల జిరాక్స్, ఆధార్ జిరాక్స్, ఫోటో, ఫోన్ నెంబర్,బ్యాంకు ఖాతా జిరాక్స్‌లు రీసర్వే సిబ్బందికి ఇచ్చి రైతులందరూ సహకరించాలనీ తద్వారా మీ సమస్యలు పరిష్కరించి రైతులందరికీ వీలైనంత త్వరగా ఎల్పిఎం నెంబర్లతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తామని తహశీల్దార్ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు హనుమంతు సుబ్రహ్మణ్యం, దాసం బాపన్న నాయుడు తదితరులుపాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడుకోవాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు
- కాకినాడ జిల్లాలో సీపీఐ వందేళ్ళ పండుగ సంబరాలు
- సామర్లకోట ప్రదర్శన - బహిరంగ సభ



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** రాజ్యాంగాన్ని దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లడానికి లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలు, శక్తులను బలోపేతం చేయవలసిన అవసరం ఉందని మధు అన్నారు. సీపీఐ శత దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా సామర్లకోటలో శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక మెహర్ కాపెక్స్ సెంటర్ నుంచి ప్రజా ప్రదర్శన ప్రారంభమై మెయిన్ రోడ్డు మీదుగా సీపీఐ కార్యాలయంకు చేరుకున్నారు. ముందుగా అక్కడ సీపీఐ పతకాన్ని పార్టీ సీనియర్ నాయకులు చెరుకూరి సుబ్బారావు మాస్టర్ ఎగరవేశారు పార్టీ కార్యాలయం పున నిర్మాణ ఫలకాన్ని తాటిపాక మధు ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభకు పట్టణ కార్యదర్శి పి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మధు మాట్లాడుతూ నిభారతదేశం ప్రస్తుతం సంక్షోభంలో ఉందిని అనేక క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొంటుంది. కేంద్రంలో మతతత్వ శక్తులు అధికారాన్ని హస్తగతం చేసుకున్నాయిని మధు విమర్శించారు. ఆ శక్తులు తమ చేతుల్లో ఉన్న రాజకీయ శక్తిని, ప్రభుత్వ అధికారాన్ని ఉపయోగించి అంబేద్కర్ సహా మహానీయులు అందించిన రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం చేస్తున్నాయని మధు అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు, రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన లౌకిక, ప్రజాస్వామ్య, సంక్షేమ దేశాన్ని మతతత్వ, ఫాసిస్టు శక్తులు దేశాన్ని మతరాజ్యంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాయిని అందులో భాగంగానే దేశాన్ని, దేశ చరిత్రను మార్చేందుకు రాజ్యాంగం నుంచి సెక్యులరిజం పదాన్ని తొలగించడమే లక్షంగా పెట్టుకున్నాయని మధు ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన లౌకిక, ప్రజాస్వామ్య, ఫెడరల్ వ్యవస్థలు మతతత్వ ఫ్యాసిస్టుల శక్తుల దాడికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడి ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులపై ఉందన్నారు. కుల, మత రహిత సోషలిస్టు సమాజ నిర్మాణం కమ్యూనిస్టుల లక్ష్యమని, ఆ లక్ష్యం కోసం, మెరుగైన భారతదేశం కోసం కమ్యూనిస్టులు నిరంతరం పోరాడుతామని ఉద్ఘాటించారు. విప్లవానికి నిలయం మన కార్యాలయాలు అని సామర్లకోట సీపీఐ పార్టీ కార్యాలయం విప్లవ పోరాట కార్యక్రమాలకు, విప్లవోద్యమ సాహిత్యానికి నిలయమని, ఇక్కడికి వచ్చిన కమ్యూనిస్టు శ్రేణులు పోరాట స్ఫూర్తితో ముందుకు వెళతారని మధు అన్నారు. ఈ కార్యాలయం రాజకీయ పాఠశాలగా ఉపయోగపడాలని కమ్యూనిస్టులు అంటే ఒక జీవన విధానం అని, మానవతావాదులని, ఒక సిద్ధాంతం, ఒక సంస్కృతి అని ఆయన పేర్కొన్నారు.

## దివ్యాంగుల సహాయ పరికరముల స్క్రీనింగ్ క్యాంప్



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల సహాయ పరికరముల స్క్రీనింగ్ క్యాంపును సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని సామర్లకోట ఎంపీడీవో కాదా హిమా మహేశ్వరి పిలుపు నిచ్చారు. శుక్రవారం సామర్ల కోట ఎంపీడీవో కార్యాలయంలో ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ కాకినాడ ఆధ్వర్యంలో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సహకారంతో సహాయ పరికరాల కు క్లీనింగ్ కార్యక్రమం చేపట్టారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో ఉమామహేశ్వరి మాట్లాడుతూ స్క్రీనింగ్ క్యాంప్‌లో 15 మందికి కొలతలు దరఖాస్తులు పూజ చేసి సొసైటీకి పంపించడం జరిగిందన్నారు. వీటిలో కాలిపర్స్ 3 లింబో ఒకటి మూడు చక్రాల వాహనాలు 3 చెవి యంత్రాలు 6 తదితర 15 మంది దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సొసైటీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎస్సే నాయుడు, సిబ్బంది, జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం నుండి ఆర్టిజన్ టెక్నీషియన్ సిబ్బంది, ఎం వెంకట్రావు, అలాగే కాలేజ్ ఆఫ్ ప్రత్యేక విద్యా సంస్థ నుండి ఉపాధ్యాయ శిక్షణ పొందుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మార్స్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో చార్లెస్ బాబేజ్ జయంతి వేడుకలు




**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** పట్టణంలో మార్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కంప్యూటర్ పితామహుడు చార్లెస్ బాబేజ్ 234వ జయంతి ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక మార్స్ కంప్యూటర్స్ నిర్వహకులు అడపా దుర్గారావు, విద్యారు లతో కలిసి చార్లెస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కంప్యూటర్ను కనుగొని ప్రపంచానికి సాంకేతిక విద్యను అందించిన ఏకైక వ్యక్తి చార్లెస్ అన్నారు. కోరాడ రాజు, గోళ్ళ సతీష్, ఉడతల రమణారావు, మసిరపు అరుణ, జువ్విన రాజు, మండ రాజేష్, గొల్లపల్లి గంగాధర్, ఆలమూరు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# సంగీత నృత్య సంబరాలు 2025




**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** సంవత్సరాంత సాంస్కృతిక వేడుకలు ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి, విజయవాడ మరియు ఆంధ్రప్రదేశ్ సచివాలయ సాంస్కృతిక సంస్థ, అమరావతి ఆధ్వర్యంలో, విజయ శంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల, రాజమహేంద్రవరం మరియు "రాకా" సాంస్కృతిక సంస్థ,రాజమహేంద్రవరం సంయుక్త నిర్వహణలో A Year Ending Celebration సంగీత, నృత్య సంబరాలు 2025" కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పసుమర్తి శ్రీనివాస శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీవెంకటేశ్వర ఆనం కళాకేంద్రం లో డిసెంబర్ 27 శనివారం సా.5 గంటల నుండి కూచిపూడి నృత్యం, జానపద నృత్యాలు, అలాగే "నాటి నుండి నేటి వరకు సినీ సంగీతం" అనే శీర్షికతో ప్రత్యేక సంగీత కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.నినినిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. డి. మునిరత్నం నాయుడు, ఉప కులపతి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బొమ్మూరు, ప్రత్యేక అతిథిగా రాహుల్ మీనా, కమీషనర్, నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం, జి.వి. రమణ (రాకా), ప్రధాన కార్యదర్శి, "రాకా" సాంస్కృతిక సంస్థ, రాజమహేంద్రవరం తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సాంస్కృతిక సంబరాలకు నగర ప్రజలు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## ప్రజా పోరాటాలకై పార్టీని బలోపేతం చేయాలి

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కుమార్



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు నేటికీపూర్తి చేసుకుని ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రంపచోడవరం స్థానిక రెడ్డిపేటలో జెండా ఆవిష్కరణ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గోము దుర్గ చేశారు. ఈ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జుత్తు కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటాలే మార్గమని ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే పోరాటాలు చేసి సాధించాలని కుమార్ అన్నారు గోము దుర్గ మాట్లాడుతూ ఏజెన్సీలో మహిళలపై దాడులు ఎక్కువయ్యాయని మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. విద్యా, వైద్యం ప్రజలకు అందించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు పురుగులతో కూడిన భోజనం పెడుతున్నారని, నాణ్యత పాటించడంలో అధికారులు నిద్రపోతున్నారని అన్నారు. రాజ్యాంగంలో ఫిఫ్త్ షెడ్యూల్ ప్రకారం చట్టాలు అమలు చేయడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నాయని, రంపచోడవరం నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ జరుగుతున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం చాలా దారుణమని అన్నారు. మన ప్రాంతంలో సమస్యలు పోవాలంటే పోరాటాలు ఒక్కటే మార్గమని, పార్టీని బలోపేతం చేసి ప్రజా పోరాటాలు నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి

- 7 గురు అరెస్ట్



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** మండలంలోని వేట్లపాలెం గ్రామంలో మంగయ్యమ్మ కాలనీలోని పేకాట శిబిరంపై శుక్రవారం సాయంత్రం పోలీసులు మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ కృష్ణ భగవాన్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.11,350 నగదు, మూడు సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని కోరారు.

## నేడు సామర్లకోటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట నందు 33 /11 కేవీ,సామర్లకోట జగనన్న హౌసింగ్ కాలనీలో ఉన్న 11కెవి ఈ టిసి మరియు 11 కెవి రథం సెంటర్ ఫీడర్ మరియు 11కెవి బలుసుల పేట,11కెవి అన్నపూర్ణ పీడర్స్ మరమ్మత్తు పనుల కారణంగా శనివారం వారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని ఏ పి ఈ పి డి సి ఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ వి ఎన్ డి ఎస్ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మరమ్మత్తుల కారణంగా జగనన్న హౌసింగ్ కాలనీ, రథం సెంటర్, బలుసుల పేట, పోలీస్ స్టేషన్ రోడ్డు, గాంధీనగర్, భాస్కర్ కాలనీ, సాయి నగర్, మాజేటి నగర్, సత్యనారాయణపురం, అయోధ్య రామపురం, సంపంగి తోట, నిమ్మ తోట, వీర రాఘవపురం, గొల్లపేట, స్టేషన్ సెంటర్, భీమవరం పేట, గురు వారి వీధి మరియు కొత్తూరు వంటి ప్రాంతాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుం దన్నారు. ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# స్వచ్ఛ ఆంధ్ర సహకారంతో శానిటేషన్ వర్కర్లకు శిక్షణ

**– కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్ల పంపిణీ**




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘంలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛఆంధ్ర సహకారంతో వాష్ మరియు సహాస్ అనే స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం శానిటేషన్ వర్కర్ల కోసం ఫస్ట్ఎయిడ్ మరియు వెల్ఫేర్ స్కీమ్స్ శిక్షణా కార్యక్రమం స్థానిక పాశిల వీధిలోని వెలమ కమ్యూనిటి హాలు నందు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ శిక్షణను శానిటేషన్ వర్కర్లు సద్వినియోగం చేసుకుని తదనుగుణంగా భద్రత ప్రమాణాలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పని సమయ నిర్వహణ సమర్ధత పెంపు, సేవా నాణ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, సురక్షితంగా బరువులు ఎత్తడం, ప్రథమ చికిత్స, ప్రాధమికాలు, సంక్రమణలు, రసాయనాల వల్ల కలిగే ప్రమాదాల నివారణ, వంటి వాటిపై శిక్షణ ఇవ్వడం జరిగింది. డిస్ట్రిక్ట్ కెపాసిటి బిల్డింగ్ కోఆర్డినేటర్ సీతారామాంజనేయ రాజు పలు అంశాలపై శానిటేషన్ వర్కర్లకు అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా శానిటరీ వర్కర్లకు శిక్షణా సర్టిఫికెట్లు అందజేశారు.

# రంగా ఆశయ సాధనకు కృషి చేద్దాం

**– కె 9 యూత్ వింగ్ ఆధ్వర్యంలో ఘనంగా వంగవీటి 37వ వర్ధంతి**

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** సామాజిక వర్గం తో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారికీ  నాయకుడు గా దివంగత వంగవీటి మోహన రంగా రావు (రంగా) గుర్తింపు పొందారని  స్థానిక జెడ్పి టిసి పోల్నాటి బాబ్జి అన్నారు. రంగా 37వ వర్ధంతిని పురస్కరించుకొని కె 9కాపు సంక్షేమ సంఘం యూత్ వింగ్, రాధా రంగా మిత్ర మండలి సభ్యుడు బాదరాల నరేష్ నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.శుక్రవారం ఇక్కడి ఏలూరు రోడ్డు లక్ష్మి టాకీస్ సెంటర్‌లో గల రంగా విగ్రహం వద్ద రంగాను సంస్మరిస్తూ నాయకులు పూల దండలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా పోల్నాటి బాబ్జి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా దివంగత రంగా అందరికీ సేవలు అందించి ప్రజా నాయకుడుగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు.తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రావూరి కృష్ణ మాట్లాడుతూ పేదల పాలిటీ పెన్నిధి రంగా అని ఆయన సేవలు చిరస్మరణీయం అన్నారు.ఆయన ఆశయాలు ముందుకు తీసుకొని వెళ్లాలని కోరారు.ఆడిటర్,రోటేరి యన్ దాకారపు కృష్ణ మాట్లాడు తూ రంగా వంటి నాయకులు అరుదు అని కొనియాడారు. కాపు నాయకుడు గానే కాక అందరి వాడుగా ఆయన పేరు పొందారన్నారు. కార్యక్రమంలో భాగంగా నాయకులు రంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కె 9 కార్యదర్శి శీలం కృష్ణం రాజు,మెట్ట ప్రాంత కాపు సంఘం అధ్యక్షుడు వగ్వాల పుల్లారావు నియోజకవర్గం ఇంచార్జి మేక ఈశ్వరయ్య, శంకు ప్రభాకర్ జనసేనకౌన్సిలర్లు వలవల తాతాజీ, కటారి వాసు, మద్దాల, మద్దాల ప్రసాద్, బొరుసు ప్రసాద్ చింతల నాని,శీలం నాని,ముప్వా అభిరామ్,వంగవీటి శివ,చింతా శైలేంద్ర,ఉక్కుర్తి సీతారాం, వంకాయల పండు,సురేష్ బోగాదుల,బైగాని తేజ,కె 9ప్రతినిధులు రాఘవ రాజు అది విష్ణు, పారేపల్లి నరేష్ గణిత ఆనంద్ ప్రసాద్,పారేపల్లి పవన్,సింగవరపు లక్ష్మి, సింగంశెట్టి భార్గవనాయుడు మీడియా కన్వీనర్ కె ఎస్ శంకరరావు పాల్గొన్నారు.

# పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు : ఆర్డిఓ రమణ

**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** రాబోయే పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించటానికి  అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ కార్యాచరణ రూపొందిస్తామని ఆర్డిఓ రమణ తెలిపారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో రాబోయే పుష్కరాల నిర్వహణకు శుక్రవారం రమణ అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2015 లో జరిగిన పుష్కరాలకు 15 లక్షల వరకు భక్తులు గోదావరి నదిలో స్నానాలు ఆచరించారని తెలిపారు. ఈ సారి టూరిజం శాఖ వారితో కూడా టూరిస్ట్ ప్రాంతాలను యాత్రికులు సందర్శించటానికి కూడా ప్యాకేజీ రూపొందించమని తెలిపారు. పోలవరం డిఎస్.పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే పుష్కరాలకు 50 లక్షల మంది భక్తులు రావచ్చుని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఈ పుష్కరాలకు సి సి కెమెరాలు కూడా ఏర్పాటు చేసి,యాత్రికుల రాకపోకల నియంత్రనకు చార్యులు చేపడతామని తెలిపారు. పట్టిసీమ వద్ద దేవాలయానికి వెళ్ళే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు,అసౌకర్యాలు కలుగకుండా ఇరిగేషన్,విద్యుత్ ఎండోమెంట్ శాఖలతో చర్చించి పారదర్శకంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.   కుక్కునూరు,వేలేరుపాడులలో ఎక్కువ రద్దీ ఉండదని ప్రధానంగా పట్టిసీమ వద్దనే పూర్తిగా చేపట్టవలసి ఉందన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కె.వెంకట రమణ,డిపిఓ ఎం.రాజు,ఎలక్ట్రికల్ డి.ఈఈ సుబ్బారావు,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన వాడపల్లి





**– అన్నదాన పథకానికి విరాళం**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయానికి అష్టోత్తర పూజలు కళ్యాణం జరిపించుకునే భక్తులతో భక్తులు పోటెత్తారు. ఆలయ ప్రాంగణమంతా భక్తుల గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించింది. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిత్య అన్నదాన పథకానికి శ్రీకాకుళం, శాంతినగర్‌కు చెందిన తాడూరి నరేంద్ర కుమార్, ఉషా రాణి దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.25,116లు విరాళంగా అందించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు జూనియర్ అసిస్టెంట్ వై.శ్రీనివాస్ స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

## నీటి వనరుల రక్షణకు ప్రత్యేక చర్యలు

**– తహశీల్దార్ వెంకటలక్ష్మీ**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని నీటి వనరుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తహశీల్దార్ సి హెచ్.వెంకటలక్ష్మి సూచించారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీ అధికారుల సమక్షంలో నీటి వనరుల సంరక్షణ (డాగ్ కమిటి) సమావేశం తహశీల్దార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ పంచాయతీలలో ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది ఆయా గ్రామాల పరిధిలో గల చెరువులు, కాల్వ గట్టులు సంరక్షణ బాధ్యతను పర్యవేక్షించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ జి.శేఖరరెడ్డి, ఎస్సై మౌనిక, ఇరిగేషన్ ఏఇ నిమ్మకాయల శ్రీనివాస్ కుమార్, సర్వేయర్ ఎం.పి.దేవుడు, వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మ వారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.వి జయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నూకాలమ్మ దేవస్థానంలో విశేష పూజలు

**– అమ్మ వారి వెండి చీర తయారీకి ద్రవ్యం సమర్పించిన భక్తులు**

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీనూకాలమ్మ అమ్మ వారు శుక్రవారం సందరరేగా విశేష అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మ వారి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకాలు మూలవిరాట్ కు ఏకాదశ హారతి పూజలు వేద దర్బారు సేవ చతుర్వేద స్వస్తి నీరాజన మహా మంత్ర పుష్పాలతో సాయం సంధ్యా హారతి పూజలు ప్రధాన అర్చకులు కాళ్ళకూరి శంకర మహేష్ శర్మ బృందం నిర్వహించారు. ఆలయ శాశ్వత చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) ఆలయ కమిటీ చైర్మన్ రొంగల నాగేశ్వరరావులతో కూడిన ఆలయ కమిటీ ఆధ్యర్యంలో అభివ ృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి.డాక్టర్ రాజాన మాట్లాడుతూ అమ్మవారి గర్భగుడిలో అమ్మ వారికి అలంకారాలు చేయడానికి కావలసిన రెండు స్టాండ్లు, ఒక పొడుగు బల్ల , ఒక నిచ్చెన తమ్మినీడి శ్రీనివాస్ వెంకట నీలిమ దంపతులు సమర్పించారు.మల్లెమడుగుల అన్నపూర్ణ రూ.7,502లు, బంగారు లోవప్రసాద్ లక్ష్మి దంపతులు రూ 5,116లు అమ్మ వారి వెండి చీర తయారీకి సమర్పించారని అన్నారు.అమ్మ వారి వెండి చీర తయారీ పూర్తి చేయుటకు వెండి రూపంలో, ధన రూపంలో వెండి వస్తువులు సమర్పించి దాతలు సహకరించాలని కోరారు.చిట్లూరి సుబ్బారావు నేతృత్వంలో నూకాంబిక ప్రసాద వితరణ భక్త బృందం సభ్యులు పులిహోర ప్రసాద వితరణ చేశారు.దాతలకు అమ్మ వారి జ్ఞాపికను ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కొమ్మినేని వెంకటరమణ,ఆలయ కమిటీ సభ్యులు చిటికెన రాంబాబు, రొంగల పుల్లయ్య,జీ వీ కే ఎస్ రాజు, చింతకాయల అచ్చిరాజు,చొప్పెర్ల లక్ష్మీ నారాయణ కోరుపూరి రాంబాబు తదితర పట్టణ ప్రముఖులు, మహిళా కమిటీ సభ్యులు,లలిత పారాయణ సభ్యులు,సేవా బృందాల సభ్యులు,గ్రామ భక్త మహా జనులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారనీ రాంబాబు తెలియజేశారు.

# పేదల పెన్నిధి, అలుపెరగని పోరాట యోధుడు 'రంగా' అమరత్వం అజరామరం!

– విజయవాడ రాజకీయ యవనికపై చెరగని ముద్ర

– డాక్టర్ అడ్డాల సత్యనారాయణ ఘన నివాళి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** అణగారిన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక న్యాయ పోరాట సారథి వంగవీటి మోహన రంగావర్ధంతిని పురస్కరించు కుని, శుక్రవారం స్థానిక శారదాంబ ఆలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మరియు స్థానిక నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగా చేసిన సేవలను సేవలను, ఆయన సాగించిన సాహసోపేతమైన పోరాటాలను గుర్తు చేసుకుంటూ డాక్టర్ అడ్డాల భావోద్వేగంగా ప్రసంగించారు.

రంగా అంటే ఒక వ్యక్తి కాదు.. ఒక మహాశక్తి!

ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ.. "వంగవీటి మోహన రంగా అంటే కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఆయన ఒక సామాజిక విప్లవం. 1980వ దశకంలో విజయవాడ కేంద్రంగా రాష్ట్ర రాజకీయాలను శాసించిన రంగా , రాజకీయాలకు అతీతంగా సామాన్య ప్రజల పక్షాన నిలబడ్డారు. కులం, మతం, పార్టీల సరిహద్దులను చెరిపివేసి, 'పేదవాడి కన్నీరు తుడవడమే ధ్యేయంగా బతికారు" అని కొనియాడారు. బలహీన వర్గాల హక్కుల కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ధీశాలి రంగా, పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలే తన బలమని నమ్మిన నాయకుడు. అందుకే ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, లక్షలాది మంది గుండెల్లో నేటికీ 'ప్రజానాయకుడి'గా కొలువై ఉన్నారని అన్నారు. రంగా ఆశయాలను, ఆయన సామాజిక బాధ్యతను ఆయన కుమారుడు వంగవీటి రాధాకృష్ణ సమర్థవంతంగా ముందుకు తీసుకువెళు తున్నారని అడ్డాల పేర్కొన్నారు. కార్యకర్తలపై ఆయనకు ఉన్న పట్టు, వారిపై చూపిన మమకారం నేటి తరానికి ఆదర్శనీయమని తెలిపారు. "భౌతికంగా రంగాని దూరం చేసినా, ఆయన ఆలోచనలను, ఆయన ప్రజలకు చేసిన సేవలను ఎవరూ దూరం చేయలేరు. చరిత్రలో రంగా పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది" అని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ భావోద్వేగంతో చెప్పారు.ఈ కార్యక్రమంలో బల్లంకి రాజ్ కుమార్‌తో పాటు భారీ సంఖ్యలో స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొని "జోహార్ రంగా" అంటూ నినదిస్తూ నివాళులు అర్పించారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ సమాజంలో ప్రతి వ్యక్తి ప్రత్యక్షంగానో పరోక్షంగానో వస్తువులు మరియు సేవలను కొనుగోలు చేస్తూ వినియోగదారులుగా మారుతున్నారని తెలిపారు. వినియోగదారులు ఎంతో ధనం వెచ్చించి వస్తువులు, సేవలు పొందుతున్నప్పటికీ,కొన్నిసార్లు అమ్మకందారుల మోసాలకు గురవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సందర్భాలలో వినియోగదారుల రక్షణ చట్టాలను సమర్థవంతంగా వినియోగిం చుకొని తమ హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ బార్ కౌన్సిల్‌కు చెందిన సీనియర్ న్యాయవాది జనాబ్ సయ్యద్ సాలార్ వినియోగదారుల రక్షణ చట్టాలు,వాటి అవసరం, వినియోగ దారులు ఎదుర్కొనే సమస్యలు మరియు చట్టపరమైన పరిష్కార మార్గాలను సవివరంగా వివరించారు. వినియోగదారులు తమహక్కుల పట్ల అవగాహన కలిగి ఉంటేనే మోసాలను నివారించగలమని ఆయన పేర్కొన్నారు. కామర్స్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.ఎ.జి. అన్సర్ అలీ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, వినియోగదారుల అవగాహన ప్రాధాన్యతపై విద్యార్థులకు స్పష్టత ఇచ్చారు. వినియోగదారుల దినోత్సవం ద్వారా విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కామర్స్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు కె.అపర్ణ,స్రవంతి,పి. నరసింహారావు, ఎం.రమణి, ఎస్.గుల్షన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈవీఎంలుకు భద్రతకు పటిష్ట చర్యలు



– జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ, ఎన్నికల, అగ్ని మాపక శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎంల గోదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు.

అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గోదామును పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం.జగన్నాథం, రాజకీయ పార్టీల ప్రతినిధులు జి.సాయిబాబా (తెదేపా), ఎస్.అప్పారావు (బీఎస్పీ), పోలిశెట్టి శ్రీను(కాంగ్రెస్), కె.కృష్ణమోహన్ (ఆప్), ఆర్.వెంకటేశ్వరరావు (వైఎస్సార్సీపీ), సీహెచ్.రమేష్ బాబు (భాజపా), పలివెల వీరబాబు (సీపీఎం), ఎ.సత్యనారాయణ (జనసేన), ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై అవగాహన తప్పనిసరి

–అంగన్వాడి సూపర్వైజర్ షేక్ హసీనా




**పెరవలి, మేజర్ న్యూస్ :** ఆడపిల్లల తల్లిద ండ్రులకు బాల్య వివాహాలపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని అంగన్వాడీ సూపర్వైజర్ షేక్ హసీనా అన్నారు. డిసెంబర్ 26వ తేదీ శు క్రవారం తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి హైస్కూల్లో బాల్య వివాహ ముక్తభారత్ కార్యక్రమం హైస్కూల్ హెచ్ఎం కే పద్మప్రియ ఆధ్వర్యంలో జరిగింది. పెరవలి సిడిపిఓ ఆశా రోహిణి ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్ హసీనా కిషోర్ బాలికలకు బాలివివాహాల గురించి వారు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి బేటి బచావో బేటి పడావో కార్యక్రమం గురించి కిషోర బాలికలకు వారి తల్లిదండ్రులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హైస్కూలు ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు మహిళా పోలీస్ భారతి సచివాలయ సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఈనెల 27, 28 తేదీలలో ఆర్ఎంసి గ్రాండ్ కార్నివాల్

–కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 27, 28 తేదీలలో గ్రాండ్ కార్నివాల్ ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ రాహుల్ మీనా ఓ ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు కుటుంబ సమేతంగా విచ్చేసి ఆనందించేలా "ఫుడ్ మ్యూజిక్ – ఫన్" థీమ్ తో సుబ్రహ్మణ్య మధ్యాహ్నంలో ఈ వేడుకలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రెండు రోజుల పాటు జరుగు కార్నివాల్ లో ప్రజల ఆటవిడుపు కోసం మ్యూజికల్ ఈవెంట్స్, ఫుడ్ స్టాల్స్, గేమ్స్, సెల్ఫీ బూత్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వేడుకలకు ఎటువంటి ఎంట్రీ ఫీజు చెల్లించనవసరం లేదని.. కావున నగర ప్రజలు తప్పక పాల్గొనవలసినదిగా కోరారు.

# వందేళ్ల సుదీర్ఘ పోరాటం సీపీఐ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** సీపీఐది వందేళ్ల సుదీర్ఘ పోరాటమని సిపిఐ నాయకులు అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురంలో సీపీఐ వంద వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముందుగా పార్టీ సీనియర్ నాయకులు వల్లభనేని సత్యనారాయణ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో సీపీఐ ఆవిర్భవించిందని, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, కార్మిక సమస్యల పరిష్కారంలో సీపీఐ అనేక పోరాటాలు చేసిందని తెలిపారు. కందుకూరి సుదీర్ మాట్లాడుతూ నైజాంకు వ్యతిరేకంగా, వెట్టిచాకిరి, దోపిడీ నుంచి విముక్తి కోసం ఉద్యమాలు చేశారని తెలిపారు. అలాగే సీపీఐ పార్టీ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు ముందుండి పోరాటం చేస్తదని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నాగరాజు, ఎంపీటీసీ కంటే రాజు, కోఆప్షన్ సభ్యులు ఎస్కె మోబిన్, వల్లభనేని సత్యనారాయణ, వరద బ్రహ్మం, సవలం శ్రీకాంత్, కుర్సం ముత్తు, వాసం వెంకట్రావు, నాగేష్, రామకృష్ణ, రంజిత్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.